తెలుగు కళా సమితి, మెగా షో సందర్భంగా భారత రాయబారి **H.E** వినోద్ కె. జాకబ్ గారు చేసిన ప్రసంగం (౧౫ నవంబర్ ౨౦౨౪)

# Speech delivered by Ambassador H.E. Mr. Vinod K. Jacob, on the occasion of Telugu Kala Samithi Mega Show (15 November 2024)

అందరికి నమస్కారం,

1. ఈ రోజు బహ్రెయిన్‌లో జరుగుతున్న ఈ తెలుగు కళా సమితి యొక్క మెగా షో వేడుకలకు హాజరు కావటం చాలా ఆనందంగా ఉంది.

2. తెలుగు కళా సమితి అధ్యక్షులు శ్రీ. పి. జగదీష్ గారు మరియు కార్యనిర్వహణ కమిటీ సభ్యుల యొక్క ప్రయత్నాలను అభినందిస్తున్నాను.

3. బహ్రెయిన్ లో ఉన్న తెలుగు సమాజం సభ్యులు చాలా ప్రతిభావంతులని గుర్తించడం చాలా సంతోషకరం.

4. భారత్ నుంచీ వచ్చిన తెలుగు సంఘం సభ్యులు మరియూ కళాకారులు, ఈ రోజు అద్భుతమైన ప్రదర్శనలను ఇస్తానని ఆశిస్తున్నాను.

5. ముఖ్యంగా, కార్మిక సంక్షేమం విషయంలో తెలుగు కళా సమితి మరియూ భారత రాయభార కార్యాలయం మద్య ఉన్న ఈ సాన్నిహిత్యాన్ని అభినందించడానికి నేను ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నాను.

6. ఈ సన్నిహిత సహకారం మరింత బలపడుతుందని మరియు ఈ సాన్నిహిత్యం బహ్రెయిన్ లో ఉన్న ఇతర భారతీయ సమాజాలలోని సంఘ సభ్యులకు కూడా స్పూర్తినిస్తుందని నేను ఆశిస్తున్నాను.

7. భారత మిత్ర రాజ్యమైన బహ్రెయిన్ యొక్క చట్టాలు మరియు నియమ నిబంధనలను అనుసరించడం ద్వారా తెలుగు వారు, భారతీయులు మరియు వారి కుటుంబాలు ఇక్కడ నివసించడానికి మరియు ఈ దేశ గొప్ప అతిధులుగా పనిచేసేందుకు ప్రోత్సహిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

8. ఇప్పుడు ఆన్‌లైన్‌లో ఆరంభించిన "భారత్ కో జానియే" అనే క్విజ్‌లో పాల్గొనవలసిందిగా నేను మీ అందరిని ఆహ్వానిస్తున్నాను. క్విజ్‌లో అధికం గా స్కోర్ చేసిన వారు "భారత్ కో జానియే" యాత్రకు ఆహ్వానించబడతారు మరియు జనవరి 2025 లో భువనేశ్వర్‌లో జరగబోయే ప్రవాసీ భారతీయ దివస్ లో కూడా పాల్గొంటారు.

జై హింద్, అందరికి ధన్యవాదాలు.